కవిత్వం

# గునుగు పూల పొద్దు



హైద్రాబాద్
కవుల వేదిక

# గునుగు పూల వరుస


| | | | |
|---|---|---|---|
| 1 | డా॥ అందెశ్రీ | చినుకు | 23 |
| 2 | అందోజు పరమాత్మ | మనం కాసేపు | 26 |
| 3 | డా॥ అమ్మంగి వేణుగోపాల్ | శరీరమంతా మనసై.... | 29 |
| 4 | ఆడెపు లక్ష్మీపతి | నిమజ్జన యాత్ర | 31 |
| 5 | ఆశారాజు | భాగమతి | 34 |
| 6 | ఎలనాగ | కొత్తసీసాలో పాత విషం | 36 |
| 7 | ఏనుగు నరసింహారెడ్డి | చివరి భోజనం | 37 |
| 8 | ఒద్దిరాజు ప్రవీణ్‌కుమార్ | నిజం నిలకడ మీద... | 41 |
| 9 | ఒబ్బని | అన్నా... అంజన్నా! | 43 |
| 10 | కందుకూరి శ్రీరాములు | అక్షర పొదుపరి అమ్మంగి | 45 |
| 11 | డా॥ కాంచనపల్లి | సాయంత్రపు పార్కులు | 48 |
| 12 | కాసుల ఆంజనేయులు | రేపటి ఆశ | 50 |
| 13 | కాసుల ప్రతాపరెడ్డి | స్వరాగం | 52 |
| 14 | డా॥ కాసుల లింగారెడ్డి | భూమే మాట్లాడుతుంది | 54 |
| 15 | కొండపల్లి నీహారిణి | పరిమిత కలలు | 57 |
| 16 | కోడూరి విజయకుమార్ | ఎడతెరిపి లేని | 60 |
| 17 | గద్వాల కిరణ్‌కుమారి | జిల్లా | 62 |
| 18 | గుడిపాటి | జీవి ధర్మం | 64 |
| 19 | గొట్టిపర్తి యాదగిరిరావు | దానం... | 66 |
| 20 | చింతపట్ల సుదర్శన్ | మహానగరం | 68 |
| 21 | జనజ్వాల | మాట్లాడు నదితో.., | 71 |
| 22 | తమ్మనబోయిన వాసు | మునుపు | 73 |
| 23 | దాసరాజు రామారావు | దృశ్య భ్రమణంలోంచి | 76 |
| 24 | దాసోజు కృష్ణమాచార్య | బతుకు ముద్దెర | 79 |
| 25 | దాసోజు లలిత | పనిముట్లలో కలం చేరాలి! | 81 |

| | | | |
|---|---|---|---|
| 26 | డా॥ ద్యావనపల్లి సత్యనారాయణ | గెలుపు | 83 |
| 27 | ఎస్.సి. ధర్మాచార్యులు | ఆత్మార్పణ.. | 84 |
| 28 | నందిని సిధారెడ్డి | సిగ్నల్ | 86 |
| 29 | ఎం.నారాయణశర్మ | పరువం | 88 |
| 30 | డా॥ నాళేశ్వరం శంకరం | నా తల్లి మూసీనది! | 89 |
| 31 | డా॥ పగడాల నాగేందర్ | నిదుర పిట్ట.... | 92 |
| 32 | పొన్నం రాజయ్య | హైదరాబాధలు.. | 94 |
| 33 | బొమ్మిరెడ్డిపల్లి సీతారాం | వలను కాదు | 96 |
| 34 | బోనాల ప్రకాష్ | గురువు పాట | 97 |
| 35 | మండల స్వామి | నిప్పు కణిక | 98 |
| 36 | డా॥ ఎస్.రఘు | కొత్త కిటికీ... | 100 |
| 37 | ఎస్వీ రఘువీర్‌ప్రతాప్ | మొక్క వినిమయరాగం.... | 102 |
| 38 | జి.రామకృష్ణ | కూలీ | 104 |
| 39 | డా॥ రూప్‌కుమార్ డబ్బీకార్ | ఐనా ప్రయాణం ఆగదు.... | 106 |
| 40 | రేడియమ్ | దండోర | 109 |
| 41 | ప్రొ॥ పి.లక్ష్మీనారాయణ | మనిషిలో మనిషి | 111 |
| 42 | డా॥ వి.ఆర్.శర్మ | ఇంకా | 113 |
| 43 | ఎస్వీ సత్యనారాయణ | దేహ నేత్రులు... | 116 |
| 44 | సుతారపు వెంకటనారాయణ | హరిత హారం | 118 |
| 45 | కె.విల్సన్‌రావు | మట్టి బువ్వ... | 120 |
| 46 | వేముగంటి మురళీకృష్ణ | ప్రశ్న | 122 |
| 47 | ఎస్.హరగోపాల్ | నాకేం కావాలె | 124 |

డా॥ అందెశ్రీ

# చినుకు

ఆకాశాన్ని ఆలింగనం చేసుకోవాలని
కలలుగనే కడలి
రహస్యంగా ఆవిరైపోతూ
మేఘమాలికలకు పురుడు పోస్తుంది

ఉరుములను ఊపిరిగా తలపోసి
మెరుపుతీగలను మేనంతా అద్దుకుని
చినుకు రాలిపడితే చాలు
పురివిప్పిన మయూరంలా
పుడమి పులకింతకు లోనైపోతూ
తన దేహంలో దాచుకున్న విత్తనాన్ని
రెండు ముక్కలు చేయడానికి సిద్ధమైపోతుంది

నిశ్శబ్ద సమాధిలో నిక్షిప్తమైన నిశీథి
ప్రాణికోటిని నిదురబుచ్చే వేళ
పత్తికన్న మెత్తనైన పాలరెక్కలతో
కరుకు నేలపొరలను తొలచుకుని
మొలకెత్తే మొక్కకు చినుకే చనుబాలవుతుంది
కర్కశపుటెండలకు కాఠిన్యాన్ని అలవర్చుకున్నా
చినుకు పడిందా! మన్నుపెల్ల వెన్నముద్దైపోతుంది

ఆశారాజు

# భాగమతి

నిద్రలేని కళ్ల మీద
మోసుకొచ్చిన జ్ఞాపకమిది
చీకట్లో దీపంలా
మెరిసిన సింగిడి రూపమిది
ఎడారుల్లో నడిచి నడిచి
ఒయాసిస్సును చేరిన
పున్నమి వెన్నెల తీరమిది
అడవులు తిరిగి, కొండలు దాటి
విరబూసిన తోటను చూసిన
చిరకాల కలల ప్రయాణమిది
నెమలీకల పల్లకీలో
చందమామను వెంట తిప్పుకొనే
జంటనగరాల ఊరేగింపు యిది

ఏ తుఫానుకు చెదరిపోని
ఈ పిట్టగూడు అల్లికను
అమ్మకొంగు నీడలా
కప్పుకొని కాపాడుకొందాం
లాడ్ బజార్ చెక్కిలి మీద
సీతాకోకచిలుకలా వాలిన

కందుకూరి శ్రీరాములు

# అక్షర పొదుపరి 'అమ్మంగి'

మౌనం తన ఆభరణం
చిరునవ్వు తన ఆయుధం
ఆరడుగుల అందగాడు కాకపోయినా
ఆజానుబాహుడైన ముఖారవిందమైన వాడు

మునులెట్టా తపస్సు చేస్తారు?
ఆయన పట్టిన దీక్షను చూసి తెలుసుకోవచ్చు
కథలెట్టా రాస్తారు?
ఆయన చెప్పిన మాటలు వింటే తెలుస్తుంది
పాండిత్యమెట్లా ఉంటుంది?
ఆయన సంధించిన కలం బాణం బట్టి తెలుస్తుంది
సాహిత్యాన్నెట్లా విమర్శిస్తారు?
ఆయన పట్టుకున్న త్రాసును బట్టి తెలుస్తుంది
కవిత్వమెట్లా రాస్తారు?
ఆయన చేతిలోని సూది అల్లికను చూస్తే తెలుస్తుంది

నిలువెత్తు సాహిత్యమతను
మనల్ని ఆయస్కాంతంలాగా ఆకర్షిస్తాడు
ఆయన తాబేలు నడిచినట్లనిపించినా
కుందేలు కాళ్ళున్నవాడు

కాసుల లింగారెడ్డి

# భూమే మాట్లాడుతుంది

తూటాలకు ఎదురొడ్డి
సాయుధపోరుకు ఊపిరిలూదిన
దొడ్డి కొమురయ్య కడవెండో

శ్రమదోపిడి చేనుకోసి
భూస్వామ్య పీచమణిచిన
చాకలి ఐలమ్మ పాలకుర్తో

'ఇమ్మనుజేశ్వరాధములకమ్మన'న్న
రాజ్యధిక్కార స్వరప్రతీక
పోతనామాత్యుడు బమ్మెరనో

కులమతాల గోడలు కూల్చి
చాపకూడై సమసమాజ జాడలు చూపిన
'బసవపురాణ' పాల్కుర్కి సోమనాథాలయమో

భూమిచెక్క కోసం
నిరంకుశ రాజ్యం మీద
అలుపెరుగని పోరు సలిపిన
బందగి కామారెడ్డి గూడెమో

చింతపట్ల సుదర్శన్

# మహానగరం

కాలం మీద సంతకం చేసిన
అజరామరమైన ప్రేమకు
సంకేతం హైదరాబాదు !
గతించిన పీడకలను
మరిచిపోయేందుకు
సంక్షేమం సాధించబడినందుకు
చిహ్నం చార్‌మినార్!
సాయంత్రం మగరీబు నమాజుకి ముందు
కొలను దగ్గర గింజలు ఏరుకుతిని
రెక్కలు నీటితో తడుపుకుని
ఎగిరిపోయే పావురాల గుంపుకి
ఆశ్రయం ఇచ్చే మక్కామసీదు!
మోతీగల్లీని ఆనుకుని రహదారి మీద
రంగురంగుల గాజుల వెలుగులో
భారత కోకిల సరోజిని
కళ్ళ కాంతులు కనిపించే లాడ్‌బజార్!
ఓయ్ అంటే ఓయ్ అని బదులిచ్చే
రాతిగోడల మెత్తటి గుండె సవ్వడి
చెరసాల నుంచి రామదాసు కీర్తనలు
లీలగా వినిపించే గోలకొండ కోట!

దాసరాజు రామారావు

# దృశ్యభ్రమణం లోంచి...

అట్లా నడుస్తుంటానా

మూల మలుపు తిరగ్గానే
సూర్యుడెదురుపడి ఆలింగనం చేసుకుంటడు
రోడ్డుమీది పేపరొకటి ఎగిరొచ్చి నా ముఖానికి అతుక్కుంటది
మిత్రుని కవిత అచ్చయిందేమో
అడుగు తీసిన్నో లేదో
ఎప్పుడొచ్చిందో నా కాళ్ళ చుట్టు అల్లుకుపోతుంటదా కుక్కపిల్ల
ఏమంత తినడానికి పెట్టినానని...
ఇంతలో వెనకనుంచి నిద్రలేపి కోడిపుంజు లాంటి కరుకైన పిలుపు
నన్ను గుర్తు పట్టే, గుర్రుమనే ఆపాత మధురమైన గురువర్యుని
గొంతుదే

దుకాండ్లు తెరుస్తున్నరు
పోటీలు మొదలైనయి
అమ్మడం, కొనడం గొప్పపని కింద లెక్క
ఎవలకు వాండ్లు బతకడానికి ఏర్పాట్లు చేసుంటున్నట్లే
500 నోటుకి చిల్లరెవరిస్తరు
ఆ మిల్క్ బూత్‌లో అడగొచ్చా

డా॥ పగడాల నాగేందర్

# నిదురపిట్ట

రెండు గంటల రాత్రి,
కనురెప్పల మీద నిద్ర పిట్ట
ఎంతకీ వాలదు!

కాలిపోతున్న యిల్లులా
ఒరిగిపోతున్న జీవితం!

పాడుబడిన బావిలోకి నన్ను లాక్కుంటున్న
ఒంటరితనం!
ఒక్కొక్క బంధమే తెగిపోతున్న ఒంటరితనం!

శాశ్వత గాఢనిద్రలోకి
జారిపోయే ముందు కలిగే అచేతనావస్థ!

ఎవడి వేదనకు వాడే
స్వీయ శవవాహకుడు!

కుళ్ళిన నిర్జీవ దేహ సమూహాల మధ్య
జీవిస్తున్న విషాదం ఇది!
రాను రాను
మన ఆలోచనల్ని వినేవాళ్ళే వుండరేమో!

మనం వెలిగించిన దీపాలు
ఒకటొకటిగా ఆరిపోతాయేమో!

## డా॥ రూప్‌కుమార్ డబ్బీకార్

# ఐనా ప్రయాణం ఆగదు...

దిగిపోయే పొద్దుమీద నావనుకున్న నలభై వసంతాల లేళ్ళ గుంపు
ఇసుక ధారా ప్రవాహంలా కొట్టుకుపోతున్న
కాలం వీపు మీద  మిగులు జీవితం
ఈ రోజు శూన్యమవుతున్న వొడిలో అనుభవాల మూటను  గుచ్చి
విశ్రాంతి తీసుకో పో- యని  మృదువు గానే  చెప్పావు!
జీవితమా-
దిగిపోయే పొద్దు మీద వాలేది చీకటే...
మూయబడుతున్న తలుపుల వెనుక మిగిలేది నిశ్శబ్దమే..
మరి విశ్రాంతినెలా  వొడిసి పట్టేది
చీకట్లను తరిమే వెలుతురు అన్వేషణలో ...
నిశ్శబ్దాన్ని చేదించే మాటల సవ్వడి నిరీక్షణలో...
మరో దారిలో ప్రయాణం తప్పదు!
...
జీవితమంటే కలిసి వుండడాలు, విడిచి వెళ్ళడాలు
ఒకరికి దూరమవ్వడమంటే మరొకరికి దగ్గరవ్వడమే!
ఏదో ఒకటి విడిచి వెళతాము- మరేదో ఒకటికి దగ్గరవుతాము
దగ్గరైన వాటి కన్నా దూరమైనవే ఎక్కువ
...
జీవితమంటూ తిరిగిన అడవులు, అలవి కాని ప్రదేశాలు,
ఎక్కిన కొండలు, లోయల్లోకి దిగిన నడకలు,

డా॥ వి.ఆర్.శర్మ

# ఇంకా

ప్రజల ఉద్యమాలూ
పాలకుల యుద్ధాలూ
పరిసమాప్తం కాలేదు
ఇది కనీస విశ్రాంతికి కూడా
కాలం కాదు
తెల్లబొల్లి గద్దలు
అదృశ్యపు అంతర్జాలాలు
సకల దేశాల్లో తమ గుడ్లను
పొదుగుతూనే ఉన్నాయి
ప్రపంచాన్ని పీక్కుతింటున్న
సామ్రాజ్యవాదుల విందులో
స్థానిక పెద్దలు తమ వాటాల కోసం
ఎగబడుతూనే ఉన్నారు
పోరాటాలతో పురుడు పోసుకుంటున్న
స్వాతంత్ర్యపు శిశువుల శరీరాల నిండా
నెత్తురు పీల్చే సిరంజులు
గుచ్చుతూనే ఉన్నారు
ఏం కోసుకుపోయినా
ఏం దోచుకుపోయినా
దేశాలకూ జాతులకూ

కె.విల్సన్‌రావు

# మట్టి బువ్వ

నా కళ్ళలో
అదృశ్య రూపంలో ప్రవహిస్తున్న
నదుల్ని అనుసంధానిస్తున్నాను
సూర్యుడు నరాల్ని తెంపుకొని
ప్రాణప్రతిష్ఠ చేస్తున్నాడు

ఆకుపచ్చని బతుకుల్లో
ఊపిరి సలపని పాటొకటి
రాగాల రెక్కలు తొడుక్కొని
సామూహిక బృందగీతం ఆలపిస్తుంది

సకల భాషల వ్యాకరణాలూ
చేతులు కట్టుకొని
సమస్త విజ్ఞానమూ
తలక్రిందులుగా భూమిలోకి పాతుకొని
సాగిలపడుతున్నాయి - నా ముందు

మట్టిపొయ్యి మీద వండుతున్న బువ్వ
కుతకుతలాడుతూ వుడుకుతున్నట్టే వుంది
మకిలంటని అన్నం మెతుకుల వాసన

ఎస్.హరగోపాల్

# నాకేం కావాలె

యుద్దాలు లేని ఒక భూమి కావాలె
కలత నిద్రలు లేని ఒక రాత్రి కావాలె
ఆకలి, దప్పులతో అల్లాడని మనుషులు కావాలె
మాటేసి వేటాడే దొంగరాజ్యాల్లేని మరో ప్రపంచం కావాలె
నిజం చెప్పేవాణ్ణి ఉరితీసి చంపని రాజ్యాంగం కావాలె

రోగాలు, రోష్టులు  బాధ పెట్టవు
వాటిని పుట్టించి, మందులమ్ముకునేటోల్లతోనే కష్టం
దేవుళ్ళు, మతాలు బాధించయి
వాటి పేర మీద చేసే నరమేధాలే గోస పెడ్తయి
పని పంపకం చేస్తే ఒప్పుకుందాం
పనికో పేరుపెట్టి మనుషుల్ని చంపుతుంటే ఎదురుతిరుగుడు
ఎవడెన్నడు దేవుణ్ణి చూడలేదు
చూసినన్నోడు ఎవరికీ చూపించినోడు లేడు
కండ్లెదుట మనుషుల్ని చూడరు
మనిషితనం మరిచిపోయినోల్లె దొంగబోధలు చేస్తుంటరు
ఎవనికి వాడే విశ్వమానవుణ్ణని కొత్త జంధ్యాలు ఏసుకుంటరు
అనంత స్వార్థభూతాలై జగమేలుతుంటరు

డబ్బు చేసినోడె దానికి బానిస

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Gunugu+Pula+Poddu**

* * *